క్లుప్తంగా

నేడు మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం

వెంకటగిరి(సైదాపురం) : పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం చైర్‌పర్సన్ నక్కాభానుప్రియ అధ్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా 2024–25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనాలపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, అఫిషియో సభ్యులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

నేడు వైఎస్సార్ చేయూత సంబరాలు

రాపూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం వైఎస్సార్ చేయూత సంబరాలు నిర్వహించనున్నట్లు ఏపీఎం మాధవి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి మహిళలకు చేయూత చెక్కు అందజేస్తారని పేర్కొన్నారు. మండలంలోని లబ్ధిదారులు, మహిళలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ


భూమి పూజ చేస్తున్న గ్రామస్తులు, వేద పండితులు

సైదాపురం: మండలంలోని తోకలపూడిలో గ్రామ దేవత వేమలమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు బుధవారం భూమి పూజ చేశారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు.

చురుగ్గా ఈకేవైసీ

దొరవారిసత్రం : మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలో వారం నుంచి వివిధ పథకాలు పొందిన లబ్ధిదారుల ఈకేవైసీని వలంటీర్లు చురుగ్గా చేపట్టారు. ముఖ్యంగా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులు, ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ తదితరాలకు ప్రజల నుంచి ఈకేవైసీ చేస్తున్నారు. ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన పథకాలపైనా ఈకేవైసీ చేస్తున్నట్లు ఎంపీడీవో శివరాజు తెలిపారు.

స్తంభాలగిరీశ్వరయ్య స్వామి హుండీ ఆదాయం రూ.11 లక్షలు


హుండీలోని కానుకలను లెక్కిస్తున్న దేవదాయశాఖ అధికారులు

దక్కిలి: మండలంలోని దేవునివెల్లంపల్లిలో వెలసిన స్తంభాలగిరీశ్వరయ్యస్వామి ఆలయంలో భక్తులు హుండీ ద్వారా రూ.11,24,786లు సమర్పించినట్టు దేవదాయశాఖ గూడూరు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసబాబు తెలిపారు. బుధవారం ఆలయంలో స్వామి వారి హుండీ కానుకలను లెక్కించారు. 2023 ఆగస్టు 30 నుంచి ఈ నెల 13వ తేదీ వరకు భక్తులు హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. రూ.11,24,786 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈవో ఏవీ శ్రీనివాసులురెడ్డి, ఆలయ సిబ్బంది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ విశ్రాంతి ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

తుమ్మూరులో ఇరు వర్గాల ఘర్షణ

నాయుడుపేట టౌన్ : నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మూరులో మంగళవారం రాత్రి వివాదం ఏర్పడి సమీప బంధువులైన ఇరు వర్గాల వారు ఘర్షణకు పాల్పడ్డారు. గ్రామానికి చెందిన మరసా కిరణ్ కుమార్ ఇంటి సమీపంలో ట్రాక్టర్ నిలపడంపై బల్లి లక్ష్మీ, ఆమె కుటుంబ సభ్యులు అడ్డు చెప్పారు. దీంతో మాటామటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. ఇరు వర్గాల వారు రాళ్లతో దాడి చేసుకున్నారు. మరసా కిరణ్ కుమార్, బల్లి లక్ష్మీ కుమారుడు మురళికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని గ్రామస్తులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇరు వర్గాల వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

చిల్లకూరు : ఉపాధి పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఏపీవో గిరిబాబు హెచ్చరించారు. ఆయన బుధవారం క్షేత్ర సహాయకులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 44 మినీ సరోవరాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. వీటిలో ప్రస్తుతం 9 పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వాటికి రూ.8 లక్షల నుంచి రూ.22 లక్షల వరకు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.

కండలేరులో 9.069 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 9.069 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 600 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 10, హైలెవల్ కాలువకు 120, లోలెవల్ కాలువకు 160 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంస్కరణలకు మార్గదర్శి నేదురుమల్లి

- నేదురుమల్లితో తనకు మంచి అనుబంధం
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి
- ఘనంగా మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి విగ్రహావిష్కరణ


వాకాడులో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


మాజీ సీఎం జనార్దన్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నేతలు

వాకాడు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి పలు సంస్కరణలకు మార్గదర్శిగా ఉన్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొనియాడారు. ఆయన బుధవారం స్థానిక స్వర్ణముఖి బ్యారేజ్ ప్రాంతంలో వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన నేదురుమల్లి జనార్దన్‌రెడ్డితో తనకు ఎంతో అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. వాకాడులో పుట్టినప్పటికీ జనార్దన్‌రెడ్డికి వెంకటగిరి నియోజకవర్గంపైనే మక్కువ ఎక్కువన్నారు. అందువల్లే రామ్‌కుమార్‌రెడ్డి వెంకటగిరిలో ఆయన విగ్రహాన్ని తొలుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారని పేర్కొన్నారు. రెండో విగ్రహాన్ని వాకాడులో తన చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి పలు సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వాకాడులో తన తండ్రి విగ్రహ ఆవిష్కారానికి రావాలని అడిగిన వెంటనే అంగీకరించినందుకు మంత్రి పెద్దిరెడ్డికి రామ్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు వాకాడు సచివాలయం –2 నూతన భవనాన్ని మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు. అలాగే మండలంలో నూతనంగా నిర్మించిన ఆర్‌బీకేలు, సచివాలయాలు, హెల్త్ సెంటర్లను మంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీలు మేరిగ మురళీధర్, బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, మాజీ ఎమ్మెల్సీ ఎం గంగాధరం, పరిశీలకులు ఎంఆర్సీరెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పి దేవసేనమ్మ, డీసీసీబీ చైర్మన్ సత్యానారాయణరెడ్డి, సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, కొడవలూరు ధనుంజయరెడ్డి, కట్టా సుధాకర్ రెడ్డి, వాకాడు, గూడూరు జెడ్పీటీసీలు రౌతు రామకృష్ణ, ఊటుకూరు యామిని, గూడూరు, వాకాడు ఏఎంసీ చైర్ పర్సన్లు యమునమ్మ, నాగభూషణమ్మ, నాయకులు కొడవలూరు దామోదర్‌రెడ్డి, డి అజిత్‌కుమార్‌రెడ్డి, డి నాగూర్‌రెడ్డి, డి శేషురెడ్డి కస్తూర్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అన్ని మండలాల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాగతం

కోట : మండల కేంద్రమైన కోటలో ఉంటున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి నివాసానికి బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేశారు. ఆయనకు కోట క్రాస్ రోడ్డు వద్ద వైఎస్సార్ సీపీ శ్రేణులు, నల్లపరెడ్డి అభిమానులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. బజారువీధి, గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా వినోద్ కుమార్‌రెడ్డి నివాసం వరకు ర్యాలీ సాగింది. నల్లపరెడ్డి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి పాల్గొన్నారు.


మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలుకుతున్న నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి


చిల్లకూరు : భారీ బైక్ ర్యాలీ చేస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు

మంత్రి పెద్దిరెడ్డికి గజమాలతో సత్కారం

చిల్లకూరు : మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కోట క్రాస్ రోడ్డు వద్ద గూడూరు రూరల్, చిల్లకూరు మండలాల వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గూడూరు రూరల్‌కు చెందిన యద్దల నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. అనంతరం నరేంద్రరెడ్డి యువసేన, జగనన్న సేవా సమితి అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డి, జెడ్పీటీసీ యామిని ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి వాకాడు వెళుతూ బూదనం సమీపంలో ఉన్న ఒక హోటల్‌లో కొంతసేపు సేదదీరారు. అక్కడ పలువురు నాయకులతో పార్టీ పరిస్థితిపై సమీక్షించారు.


చిల్లకూరు : మంత్రి పెద్దిరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

వెంకటగిరి రూరల్ : జగనన్న కాలనీలోని ఇళ్ల లబ్ధిదారులకు బుధవారం స్థానిక సుదర్శనం నగర్‌లోని సచివాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి సంపూర్ణ హక్కు కల్పించారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.


రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న దొంతుశారద, కౌన్సిలర్ శంకరయ్య

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

గూడూరు రూరల్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఒకటో పట్టణ సీఐ బి.పాపారావు కోరారు. గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్, మోడలేజ్ కంపెనీ సహకారంతో స్పోర్ట్స్ ఫెడరేషన్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 6, 7, 8 తరగతుల విద్యార్థులను దత్తత తీసుకుని స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. బుధవారం విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కరీముల్లాఖాన్, బి.సుబ్రమణ్యంరెడ్డి, హెచ్‌ఎం భారతి, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, సుబ్రమణ్యం, వెంకటసుబ్బయ్య, రమేష్, కల్పన, భాస్కర్, మ్యాజిక్ బస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుమంత్, హరికృష్ణ, మానేంద్ర, ఎలీషాబాబు, తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న సీఐ పాపారావు


వైఎస్సార్ సీపీ విజయం సాధించడం తథ్యం


విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నాయుడుపేట టౌన్ : వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించడం తథ్యమని ఆ పార్టీ నాయకులు తెలిపారు. వారు బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను అందిస్తున్నారని వివరించారు. ఈ క్రమంలో ఆయనకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూచి తట్టుకోలేక చంద్రబాబునాయుడు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని చేసినా ప్రజలు వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీని విడిచి టీడీపీలో చేరిన షేక్ రఫీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని దూషించడం మంచి పద్ధతి కాదన్నారు. తీరుమార్చుకోవాలని, లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. షేక్ షబ్బీర్, చిందేటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు దార రవి, పాలేటి నాగార్జున, కట్టా భవాని శంకర్ రెడ్డి, బైనా మల్లికార్జున రెడ్డి, కరింబాయి చెంచయ్య, గంధవల్లి సిద్ధయ్య, కిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ


వెంకటగిరి రూరల్ : మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి బుధవారం వెంకటగిరి రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. మృతిచెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించారు. చింతగుంట పంచాయతీకి చెందిన కాలే చెంచు నరసింహులు, జంగాలపల్లి పంచాయతీకి చెందిన మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, మనవాసి రమణయ్య, పెనుబాకు సురేష్, సాలు సీతయ్య, వాళ్ల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పాలూరు ఓంకార్, పాలూరు చిలకమ్మల, పగడాల నరసయ్య, పత్రపల్లి చేమూరు వెంకటయ్య, వర్దనపల్ల పోలిరెడ్డి ఇళ్లకు చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా అనారోగ్యంకు గురైన కప్పల రమణయ్య, వనమాసి మస్తానమ్మ, మంత్రోపల్లికి చెందిన చెంచయ్య ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, సదారెడ్డి, కృష్ణయ్య, రామారావు, రవి, పుల్లయ్య, మనోహర్, వెంకటస్వామి, దొరస్వామి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గుండ్ల సముద్రం శ్రీనివాసులురెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

ఘనంగా మొల్ల జయంతి


మొల్ల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బెటాలియన్ సిబ్బంది

వెంకటగిరి రూరల్ : మండలంలోని వల్లివేడు సమీపంలో ఉన్న 9వ బెటాలియన్‌లో కమాండెంట్ పి ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం కవయిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఎంఎల్ మనోహర్, అరుణ్‌బోస్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.


మొల్ల చిత్రపటానిక పూలమాల వేస్తున్న శివభాస్కర్

రాపూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి ఏవో శివభాస్కర్, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.


మొల్లమాంబకు నివాళులర్పిస్తున్న మండల పరిషత్ సిబ్బంది

సైదాపురం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కవయిత్రి మొల్లమాంబ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా మె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయ ఏవో పురుషోత్తంశివకుమార్ మాట్లాడుతూ కవయిత్రి మొల్లమాంబ సాహిత్య లోకానికి చేసిన సేవలు మరువలేనివన్నారు.

ఉచితంగా పుచ్చకాయల పంపిణీ


పుచ్చకాయలను ఉచితంగా అందజేస్తున్న పృథ్వీచంద్

నాయుడుపేట టౌన్ : పట్టణానికి చెందిన హంసా పృథ్వీచంద్ అనే యువకుడు బుధవారం పలు ప్రాంతాల్లో ఉచితంగా పుచ్చకాయలు పంపిణీ చే శాడు. తాను కొనగొలు చేసిన పొలాల్లో పండిన పు చ్చకాయలను మొదట ఉచితంగా ఇవ్వాలని సంకల్పించినట్లు తెలిపారు. పట్టణంలోని శెట్టిపల్లి వారి వీధి, ముస్లింవీధి తదితర ప్రాంతాల్లో పుచ్చకాయలను ఉచితంగా అందజేసినట్లు పేర్కొన్నారు.

జగనన్నతోనే మహిళా సాధికారత


మహిళలకు వైఎస్సార్ చేయూత చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
- మహిళలకు వైఎస్సార్ చేయూత చెక్కు, హక్కుల పత్రాల పంపిణీ

ఓజిలి: జగనన్నతోనే మహిళా సాధికారత సాధ్యమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 2,461మంది మహిళలకు రూ.4.80 కోట్ల వైఎస్సార్ చేయూత చెక్కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేశారని తెలిపారు. అందులో భాగంగానే వైఎస్సార్ చేయూత, ఆసరా, అమ్మ ఒడి, ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. చేసిన మంచిని గుర్తించి వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌కు తోడుగా ఉండాలని కోరారు. మహిళలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మండలంలోని 406 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి హక్కుల పత్రాలు అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, తహసీల్దార్ నాంచారయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీఎం నిర్మలమ్మ, మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి, కుందాం పీఏసీఎస్ అధ్యక్షులు రాజారామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, ఏఎంసీ డైరెక్టర్ ప్రవీణ, జె.బాబురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి, సుబ్బారావుయాదవ్, కే వెంకటసుబ్బరాజు, పీ వేణరెడ్డి, రఘురామరాజు, కే ఫణేందర్‌రెడ్డి, పిండుకూరు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు 'వైఎస్సార్ చేయూత'

పెళ్లకూరు : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న వైఎస్సార్ చేయూత మహిళలకు ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన బుధవారం పెళ్లకూరులో మహిళలకు రూ.4.52 కోట్ల వైఎస్సార్ చేయూత చెక్కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న వివిధ పథకాల ద్వారా మహిళలు లబ్ధి పొంది లక్షాధికారులు అవుతున్నారని తెలిపారు. తద్వారా కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని, రాజకీయ మనుగడ కోసం అనేక కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, ఏరియా కోఆర్డినేటర్ మురళి, ఏపీఎం మునిరాజ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, జేసీఎస్ కన్వీనర్ కరణం రఘునాయుడు, మోహన్, చెంగయ్య, లింగమనాయుడు, మధుసూదన్‌నాయుడు, సుధాకర్‌నా యుడు పాల్గొన్నారు.


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, మహిళలు


బాలాయపల్లి లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న దేవికాచౌదరి

మహిళా సాధికారతే ధ్యేయంగా జగనన్న పాలన

బాలాయపల్లి(డక్కిలి): మహిళా సాధికారతే ధ్యేయంగా జగనన్న పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రావి దేవికాచౌదరి తెలిపారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో బుధవారం 2,076 మంది మహిళలకు రూ.3.89 కోట్ల వైఎస్సార్ చేయూత చెక్కు అందజేశారు. ఆమె మాట్లాడుతూ అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలిచ్చి ఆదుకున్నారని పేర్కొన్నారు. కార్య క్రమంలో వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కె.రామ తులసి, వెంకటగిరి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంషాద్ బేగం, ఏపీఎం జమునా రాణి, సూపర్‌వైజర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు


సీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
- సీహెచ్‌సీ భవనం ప్రారంభం

నాయుడుపేట : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన బుధవారం నాయుడుపేటలో నాబార్డ్ నిధులు రూ.5.13 కోట్లతో నిర్మించిన సీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో అధునాతన సదుపాయాలతో సీహెచ్‌సీ భవనాన్ని నిర్మించినట్టు తెలిపారు. ఇక్కడ గర్భిణులకు స్కానింగ్, బాలింతలకు తగిన వైద్య సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, కరీంబాయ్ చెంచయ్య, ఈద రత్నశ్రీ, గంధవల్లి సిద్దయ్య, చదలవాడ కుమార్, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రకళ పాల్గొన్నారు.

మహిళలకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడంతోపాటు స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి హక్కు కల్పించిన ఘనత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన బుధవారం నాయుడుపేట కేకే సదన్‌లో మహిళలకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీలో 1,736 మంది, గ్రామీణ ప్రాంతాల్లో 830 మందికి ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి హక్కు పత్రాలు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కె ధనలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటక్రిష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, కట్టా భవానీశంకర్‌రెడ్డి, చదలవాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణ స్థలంపై వివాదం

చిల్లకూరు : గూడూరు మున్సిపాలిటీలోని చిల్లకూరులో గొల్లపాళెంకు చెందిన అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని బుధవారం కొలతలు వేసేందుకు వెళ్లిన రెవెన్యూ, ఐసీడీఎస్ సిబ్బందిని గ్రామస్తులు అడ్డుకున్నారు. గొల్లపాళెం వద్ద ఉన్న గ్రామ కంఠం భూమిలో ఐదు సెంట్లను గతంలో రెవెన్యూ అధికారులు అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించారు. రెండేళ్లయినా అక్కడ భవనం నిర్మించలేదు. ఆ ప్రాంతంలో స్థానికులు గంగమ్మ ఆలయాన్ని నిర్మించుకుని పూజలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఐసీడీఎస్ నుంచి భవనం నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో బుధవారం సర్వేయర్‌తో పాటుగా ఆర్‌ఐ రమ్యస్వాతి స్థలం వద్దకు వెళ్లి కొలతలు తీసేందుకు ప్రయత్నించారు. అధికారులను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇక్కడున్న స్థలం ఆలయానికి కావాలని, అంగన్‌వాడీ కేంద్రానికి మరెక్కడైనా స్థలం కేటాయించాలని వాగ్వాదానికి దిగారు. గ్రామస్తులు మాట్లాడుకుని విషయం తెలపాలని, ఆ తర్వాత స్థలం కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు.

జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

దొరవారిసత్రం: చిత్తూరు జిల్లా పలమనేరులో బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ పోటీల్లో మండలంలోని కల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని వాంకిలి నిరూష సత్తా చాటింది. విద్యార్థిని రూపొందించిన ట్రాలీ ఫర్ సేవేజ్ క్లీనింగ్ ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైనట్టు హెచ్‌ఎం ప్రసాద్ తెలిపారు. చిత్తూరు డీఈఓ దేవరాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నట్లు వెల్లడించారు. విద్యార్థినికి ఎంఈఓలు మునిశేఖర్, కృష్ణయ్య అభినందనలు తెలిపారు.


ప్రశంసా పత్రం అందుకుంటున్న నిరూష

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆత్మకూరు(నెల్లూరు జిల్లా): బైక్‌పై బంధువుల ఇంటికి వెళ్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటన బుధవారం ఆత్మకూరులో జరిగింది. ఎస్‌ఐ ముత్యాలరావు కథనం మేరకు.. కలువాయి మండలం తెలుగురాయపురానికి చెందిన వెంకటేష్ (32) ఆత్మకూరు మండలం కరటంపాడులో ఉన్న బంధువుల ఇంటికి బైక్‌పై బయలుదేరాడు. మార్గమధ్యంలో వంతెనను ఢీకొని కింద పడ్డాడు. తలకు తీవ్రగాయమైంది. స్థానికులు 108లో జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిశీలించిన డాక్టర్లు అతను అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ వివరించారు.